ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.05.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్ సభ నియోజక వర్గాల్లో 6వ విడత పోలింగ్ ప్రశాంతం గా కొనసాగుతోంది. జార్ఖండ్ లో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

2. తాము అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని అవాస్తవాలు చెప్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వాటికి నోటిఫికేషన్లు ఎప్పుడిచ్చారో చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

3. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక ప్రచారం ఈ రోజు సాయంత్రం 4గంటలకు ముగుస్తుంది.

4. రాష్ట్రంలో రాబోయే 5 రోజులు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**KTR**

-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాస్తవాలు చెబుతున్నారని, ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడిచ్చారో నిరుద్యోగలకు చెప్పాలని బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు

కే.తారక రామారావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి భర్తీ చేసినట్లు చెప్పుకుంటున్న 30వేల ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దానికి సంబంధిత వివరాలను విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహిస్తే, కేవలం నియామకపత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చినట్లు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర కాలంలో 2 లక్షల 37 వేల ఉద్యోగాలు ఇస్తే, అంతకుముందు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు పదివేల ఉద్యోగాలే ఇచ్చిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి ఉత్తర్వులను యథేచ్ఛగా ఉల్లంఘించారని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ 95 శాతం స్థానికత కోటా లేదని, నాన్ లోకల్ కోటా పేరిట తెలంగాణ యువతకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని చెప్పారు. అటెండర్ ఉద్యోగం నుంచి గ్రూప్ వన్ అధికారి వరకు 95 శాతం శాతం స్థానిక ఉద్యోగాలకు స్థానిక రిజర్వేషన్లు ఇచ్చామని కేటీఆర్ అన్నారు.

--Desk.

**MLC LAST DAY CAMPAIGN**

-వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక ప్రచారం ఈ సాయంత్రం 4 గంటలకు ముగుస్తుంది. సోమవారం పోలింగ్ జరుగనుండటంతో పోలింగ్‌కు 48 గంటల ముందే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం నిలిపి వేయాల్సి ఉంది. ప్రచారానికి కొద్ది గంటలే సమయం ఉండటంతో

అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 12 జిల్లాలలో 4 లక్షల 63 వేల 839 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 2 లక్షల 88 వేల మందికి పైగా పురుషులుండగా, లక్షా 75 వేల మంది పైగా మహిళలున్నారు. 5గురు ఇతరులూ ఉన్నారు. మొత్తం 605 పోలింగు కేంద్రాలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగు జరుగుతుంది. మొత్తం 52మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధాన పార్టీలు-  కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఎనుగుల రాకేశ్‌రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడు అశోక్, కాంగ్రెస్ బహిష్కృత నాయకుడు బక్క జడ్సన్  పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి జనగాం ఎమ్మెల్యే గా ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. వచ్చే నెల 5వ తేదిన ఈ ఉప ఎన్నిక ఫలితం వెలువడుతుంది. ఇలా ఉండగా ఈ 12 జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక కాజువల్ లీవ్ మంజూరు చేశారు. ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక పర్మిషన్ లేదా ఒక పూట సెలవు  మంజూరు చేయాలని కూడా  అధికారులు ఆదేశించారు.

------Desk  & MSL

**CM-MLC**

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, చివరి రోజు ప్రచార సరళిని చర్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, ఎమ్మెల్యే కూనమానేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్య, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మల్లు రవి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బొంతు రామ్మోహన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

--MSL

**BRS KISHORE MLC ELECTIONS**

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు సాధ్యం కాని హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల్ని మభ్యపెట్టారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విమర్శించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దుష్ప్రచారం చేసి నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టిందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనైనా నిరుద్యోగులు వాస్తవాలు గ్రహించి ఓటు వేయాలని కోరారు. తమ అభ్యర్థి రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీ లో చదువుకున్న విద్యావంతుడని, శాసన మండలి కి తీన్మార్ మల్లన్నని పంపిస్తే, ఆయన బ్లాక్ మెయిలింగ్ ను ఆమోదించినట్టే అవుతుందని కిశోర్ ఆరోపించారు.

--MSL

**WARANGAL MLC**

-కాగా, పట్టభద్రుల ఉప ఎన్నికకు వరంగల్  జిల్లాలో పోస్టల్ బ్యాలెట్  ద్వారా 143 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

--PTC, Warangal

**NAKILI VITTANALU**

-నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోయినప్పుడు తక్షణ పరిహారం అందించేలా చర్యలు చేపడతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తెలిపారు.  నకిలీ విత్తనాలు అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వర్షాకాలంలో రైతుల డిమాండ్ కు అనుగుణంగా ఆయా రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఎరువుల కొరత కూడా ఏమీ లేదని గోపి పేర్కొన్నారు.

--Desk

**NAKILI VITTANALU ADILABAD**

-ఆదిలాబాద్ లో 19 లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకుని, ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. ఆదిలాబాద్ లోని రామ్ నగర్ లో నకిలీ పత్తి విత్తనాలు తయారీ చేస్తున్న ఒక కేంద్రంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేసి దాదాపు 400 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందుతుల్లో సామ అశోక్ రెడ్డి,

రాజేందర్ ను అరెస్టు చేయగా, కాపర్తి మణికంట పరారీలో ఉన్నాడని ఎస్పీ పేర్కొన్నారు.

--PTC, ADIALABAD.

**Early Uttamkumar Reddy - Green Energy:**

-హరిత ఇంధన విధానాలను అవలంబించటంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్, మరి కొన్ని సంస్థల అద్వర్యంలో హైదరాబాద్ లో ఈ అంశంపై జతిగిన కార్యగోష్టిలో మంత్రి మాట్లాడుతూ... భూ వాతావరణాన్ని పరిరక్షించటంలో అందరూ కలసి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల పునర్వినియోగ ఇంధన వినియోగాన్నీ ప్రోత్సహించనున్నట్లు స్పష్టం చేశారు. పలువురు విద్యత్ రంగ నిపుణులు, సీనియర్ విలేకరులు ఈ కార్యగోష్టిలో పాల్గొన్నారు. వాతావరణ మార్పుకు సంబంధించి విధానాలపై సమగ్ర చర్చ జరగాలని వారు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

---MSL-

**SANGAREDDY**

-సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాల యూనిఫామ్ దుస్తుల కుట్టుపనిని కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. మండల స్వయం సహాయక సంఘాల సభ్యులు చేస్తున్న కుట్టు పనుల్ని కలెక్టర్ పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు లక్షా 3వేల 819 జతల యూనిఫామ్స్

కుట్టాల్సి ఉంది. వీటిని సంగారెడ్డి జిల్లాలోని 55 సంఘాలలో ఉన్న 1,896 మంది మహిళలు కుడుతున్నారు.

--PTC, SANGAREDDY

**KTR**

-బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విద్యుదుత్పత్తికి సిద్ధమవుతోందని, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు సంకల్పానికి ఇదే నిదర్శనమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరామారావు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న ఈ కేంద్రంలో రెండు యూనిట్లలో బాయిలర్లను మండించే ప్రక్రియ కొన్నిరోజుల క్రితం పూర్తయింది. దీంతో జెన్కో అధికారులు అక్టోబర్ 10 నాటికి 800 మెగావాట్ల సామర్థ్యం గల ఈ రెండు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తారకరామారావు రావు ట్వీట్ చేశారు.

--X

**WEATHER UPDATE**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు ఎండలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాబోయే 5 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్ధిపేట్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చెల్ మల్కాజ్ గిరి, వికరాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరిక

జారీ చేసింది. కాగా, జగిత్యాల జిల్లా నేరేళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా కొండాపూర్ లో 44.9 డిగ్రీలు,హాజీపూర్ లో 44.5, పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

--PN